50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 23-3-1979

జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, వివాహ ప్రొసిడింగ్సు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 11

ORGANO
RUBBER ROLLS
ELEPHANT BRAND
ఏనుగుమార్కు రబ్బర్ రోలర్సునే వాడండి
ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లీ
బ్రాంచి : విజయవాడ

# తలుపులు మూత పడ్డాయి!

## రామస్వామి రాజీనామా తక్షణ ప్రభావం



దేవలమంత్రి శ్రీ గోకా రామస్వామి తన పదవికి రాజీనామా గోకిపారెయ్యడం రాజధాని రాజకీయవర్గాలలో తీవ్రమైన సంచలనాన్ని కల్గించింది. అది ఎంతటి

**మా హైదరాబాదు రాజకీయ పరిశీలకుడు**

ఆఘాతం కల్గించిందంటే, ఈరోజు ఢిల్లీ వెళ్లవలసిన ముఖ్యమంత్రి చెన్నారెడ్డి తన కార్యక్రమం హఠాత్తుగా రద్దుచేసుకొన్నారు.

రామస్వామి రాజీనామా ప్రభావం రాజకీయాలమీద ఎట్లా ఉండబోతుందోకానీ, ఇప్పుడుమాత్రం రాష్ట్రంలో కొత్తవారి ప్రవేశానికి ఇందిరాకాంగ్రెసు తలుపులు మూతపడ్డాయి. ముఖ్యమంత్రి చెన్నారెడ్డి అనుమతిలేనిదే, ఇందిరాకాంగ్రెస్ అగ్రనాయకత్వం పార్టీలో ఎవర్నీ చేర్చుకోరాదని శాసనసభాపార్టీ సమావేశం తీర్మానించింది. వెంగళరావువర్గం ఇందిరాకాంగ్రెస్‌లో ప్రవేశించడాన్ని నిరోధించడమే ఈ తీర్మానం అంతరార్థమని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

ఇంతకూ రామస్వామి రాజీనామాకు కారణాలేమిటి? ఏవైనా కావొచ్చుగాని, ఆయన చెప్పుతున్నవిమాత్రంకాదు. ఈ శాసన సభా సమావేశాలతర్వాత మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఆలోచిస్తున్నారని; అప్పుడు కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని; వారిలో తనపేరు వుండడం ఖాయమనే అనుమానం పెనుభూతమై రామస్వామిని వేధించినట్లుంది. అంతదాకా వేచ్చుకోకుండా, ముందుగానే తాను రాజీనామాచేసి చెన్నారెడ్డిని అప్రతిష్ఠపాల్జేయాలని ఆయన అభిప్రాయమై ఉంటుంది. ఇది కేవలం రామస్వామికి పుట్టినబుద్ధికాదని, ముఖ్యమంత్రి వ్యతిరేకుల ప్రోత్సాహంకూడా దీని వెనుక ఉందని, వారి ప్రోద్బలంతో రామస్వామి పీఠిన పడ్డారని అంటారు. రామస్వామి రాజీనామా సంగతి పత్రికలవారికి ఇస్తున్న సమయంలో మాజీమంత్రి శ్రీ కేశవులుకూడా ఆయన చెంతనే ఉండడాన్ని బట్టి, బయటివారి ప్రమేయంతోనే ఇదంతా జరిగినట్లు అనుమానిస్తున్నారు.

అంతేకాదు. ఈ రాజీనామా వ్యవహారం వెనుక వెంగళరావు అదృశ్యహస్తంకూడా ఉండవచ్చునని చెన్నారెడ్డి అనుమానిస్తున్నారు. ముఖ్యమంత్రి అనుమతి అంగీకారం లేనిదే కొత్తగా ఎవర్నీ పార్టీలో చేర్చుకోరాదన్న తీర్మానానికి కారణం ఇటువంటిఅనుమానాలేనని రాజకీయ పరిశీలకుల భావం. అంటే రామస్వామి రాజీనామా ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యర్థులు వేసిన ఎత్తుగడను ముఖ్యమంత్రి చాకచక్యంతో తిప్పికొట్టడమేకాక, దాన్ని తనకు ఒకవిధంగా లాభించేట్లుకూడా చేసుకున్నాడన్నమాట.

పథకం ఏమనుకున్నా విఫలమైందికానీ, లేకపోతే రామస్వామితోపాటు మరికొంత

—కొంచెం 6వ పేజీలో

మా ఖాతాదారులకు, అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

★ ఉగాది శుభాకాంక్షలు ★

★

మా వద్ద ఫలసరుకులన్నియు పాలిథిన్ కవర్లలో శుభ్రపరచి సరసమైన వెలలకు లభించును.

★




★

"సుల్తాన్" పలావు బియ్యం మరియు "డ్రైఫ్రూట్స్" అమ్మబడును.

★

ఫోన్ : 1675

బారకాసు - నెల్లూరు - 524001 [ఆం. ప్ర.]

# జయప్రకాశ్

విప్లవం ఆయన ఊపిరి, పోరాటం ఆయన జీవితం, మానవత ఆయన హృదయం, సమానత ఆయన గమ్యం. విరామ మెరుగని వైతాళికుడాయన; నిరంతర సమరయోధుడాయన. అన్యాయం మీద, అస్వతంత్రం మీద, అవినీతి మీద, అసమానతల మీద ఆయన కరవాలం, తన కోసం ఏనాడూ కాదు, దేశం కోసం; తన సౌఖ్యం కొరకు ఎన్నడూ కాదు, జనశ్రేయస్సు కోసం — తపించి, పరితపించి, జీవితమంతా పోరాటి ఉద్యమాలు నడిపి, అలసి సొలసిన త్యాగమూర్తి, కారణజన్ముడూ — జయప్రకాశ్.

జయప్రకాశ్ ఒక వ్యక్తి కాదు; ఒక విప్లవ శక్తి. ఒక ఉద్యమమూర్తి. ఆయన ప్రజాజీవితమంతా విప్లవోద్యమాలకే అంకితమైంది. ఆయన 1934 లో జాతీయ కాంగ్రెసులో ఒక అభ్యుదయ విభాగంగా కాంగ్రెస్ సోషలిస్టును నెలకొల్పినా, తర్వాత 1945 లో కాంగ్రెస్ నుండి పూర్తిగా విడివడి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని స్థాపించినా, 1951లో రాజకీయాలకు దూరమై భూదానోద్యమం చేపట్టినా, ఆతర్వాత 1972 లో బందిపోటు దొంగల కటికటికటి హృదయాలలో మానవత అనే చిరుదివ్వె వెలిగించినా, కడకు 1977లో సంపూర్ణ విప్లవానికి శంఖం పూరించినా, ఆయన దృష్టి శాంతియుత విప్లవం మీదనే. ఆయన పరిధానంగా విప్లవకారుడు.

ఈ దేశంలో సోషలిస్టు ఉద్యమ నిర్మాతలలో ఆద్యుడు జయప్రకాశ్. అప్పటికే ప్రపంచదేశాలలో ప్రబలమవుతున్న సోషలిస్టు భావాలను మన దేశంలోనూ కొల్పి, అంతర్జాతీయసామ్యవాదోద్యమంలో ఈ దేశాన్ని ఐక్యంచేశారాయన. ఆనాటి యువతరాన్ని ఈ ఉద్యమం బాగా ఆకట్టుకొన్నది. జయప్రకాశ్ తీసిన కొత్తబాట లక్షలాది యువకులకు అనుసరణీయమైంది; అభ్యుదయ భావులైన యువకులెందరో ఆ విప్లవపథంలో పరిగమించేసింది, అవిభిందా దేశంలో పారంభమైన సోషలిస్టు ఉద్యమం స్వాతంత్ర్యానంతరం కొంత బలపడి వర్ధిల్లినా, ఆ తర్వాత అది విభేదాల వాటపడి చీలికలు పేలికలై పోయింది, అంతేకుమునుపే దేశ రాజకీయాలలో ముఠాతత్వాలు, స్వార్థపరుల పలుకుబడి, అధికారవ్యామోహం పెరిగిపోవడంతో జయప్రకాశ్ రాజకీయ నైరాశ్యానికి లోనయ్యారు. ఆస్థితిలోనే ఆయన రాజకీయాలకు దూరమై, భూదానోద్యమానికి చేరువయ్యారు. ఐతే దేశానికి తాను అవసరమైనప్పుడు ఆయన వెనుదీయలేదు. తన ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉన్నా ప్రజాజీవితంలో ముందుకు ఉరకడానికి ఆయన సంసిద్ధుడయ్యాడు. దేశరాజకీయాలలో ఒక గొప్పమార్పు తీసుకరావడానికి ఆయన నడుము బిగించాడు. రాజకీయాలలోనే కాదు; జాతి జీవితంలోను, సామాజిక వ్యవస్థలోనూ సంపూర్ణ విప్లవం రావాలని ఆయన ఉద్యమించాడు. కేవలం ఒకరి పెత్తనాన్ని తొలగింపజేసి, మరొకరికి పట్టంగట్టడం మాత్రమే తన లక్ష్యం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకే పాలనాధికారం ఉండేట్లు చేయడమే తన ధ్యేయమని; సమాజంలో అవినీతి, దురాచారాలను రూపుమాపి, కొత్త వ్యవస్థను నెలకొల్పేందుకు యువతరాన్ని సమాయత్తం చేయడం తన ఆశయమని ఆయన చెప్పారు.

జయప్రకాశ్ సంపూర్ణ విప్లవం ఫలించిందా లేదా, ఫలిస్తే ఎంతవరకు ఫలించింది — అన్నది ప్రధానం కాదు. నిజానికి ఏ విప్లవమూ సంపూర్ణంగా ఫలించలేదు, ప్రజలను ఎంతవరకు చైతన్యవంతులను చేయగల్గిందన్నదే ఈ సంపూర్ణ విప్లవానికి గీటురాయి. ఆ దృష్టితో చూస్తే అది కొంతైనా సఫలమైందనే చెప్పాలి.

జయప్రకాశ్ ఏనాడూ అవకాశాల కోసం అభిప్రాయాల నోడునొక్క

జమీన్ రైతు

లేదు. నిజానికి ఆయనకు అధికారావకాశం నెహ్రూజీ నుంచే వచ్చింది. ఐనా తన విశ్వాసాలను వదలుకోలేని జయప్రకాశ్ ఆ అవకాశాన్ని పలుమార్లు తిరస్కరించారు.

జయప్రకాశ్ రాజకీయాభిప్రాయాలతో విభేదించినవారు సైతం ఆయన చిత్తశుద్ధికి, నిష్కళంకానికి, నిస్స్వార్థానికి చేతులెత్తి నమస్కరిస్తారు. ఈ దేశ సామాజిక రాజకీయరంగాలలో ఒక ఋషితుల్యుడుగా, హిమాలయ సదృశుడుగా జీవితం గడిపినవారాయన. ఆయన పయనించిందంతా ముళ్ల బాటలోనే అయినా, ఆయనెప్పుడూ సంయమనం కోల్పోలేదు; సంకల్పం వీడలేదు.

ఈ దేశం అందించిన గొప్ప మానవతావాది, ప్రజాస్వామ్యవాది, అన్నిట్నీ మించిన ఉత్తమోత్తమ మానవుడూ జయప్రకాశ్. ఆ మహనీయునకు చేతులెత్తి నమస్కరిస్తున్నాము.

★

# దేవుళ్ల ఎదుటనే దిగంబర నృత్యాలా?

దేవుడి తిరునాళ్లలో, పర్వదినాల్లో జనానికి వినోదం కల్పించడం కోసం కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం మనకు రివాజు. ఇదివరకు తిరునాళ్లలో తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, హరికథా కాలక్షేపం వంటివి వుండేవి. వాటివల్ల ప్రజలకు వినోదంతోపాటు విజ్ఞానం ఎక్కువగా లభ్యమయ్యేది.

ఇప్పుడారోజులు పోయాయి. తోలుబొమ్మలాటలు కలికానికైనా కనపడ్డం లేదు. బుర్రకథలు, హరికథలవంటిజానపదకళలు క్రొత్తగా కనుమరుగు కాకపోయినా, ప్రజాదరణను కోల్పోతున్నాయి.

ఈ కళలకు పట్టిన్న దుర్గతిని చూసినప్పుడు కల్గే బాధకంటే, వాటి స్థానాన్ని ఆక్రమిస్తున్న రికార్డు డ్యాన్సులనబడే అసభ్య, అసహ్య బూతునృత్యాలను చూసినప్పుడు మరింత ఎక్కువ బాధ కలుగుతున్నది. ఎక్కడో రాజకీయ నాయకుడి ఊరేగింపు ముందో ఎలక్షన్ ప్రచారం కోసమో ఈ డ్యాన్సులను వేస్తే, పర్వాలేదు. దేవుడి తిరునాళ్ళలోకూడా ఇప్పుడు రికార్డు డ్యాన్సులు దర్శనమిస్తున్నాయి. ఈ దిగంబర నృత్యాలవల్ల కలిగే వినోదం మాట అటుంచండి. ప్రజలలో నీతినియమాలను రెచ్చగొట్టి, వారిని నైతికంగా దిగజారుస్తున్నాయి.

సినిమాలలో ముద్దులుకన్పిస్తే, సమాజం మొత్తం చెడిపోయి పెడదారిన పట్టుందని గగ్గోలు పెడ్తారు. శృంగార సాహిత్యం మాట చెప్తే చీదరించుకొంటారు, కాని, వాటికన్నా అసభ్యంగా, జుగుప్సాకరంగా నడిబజార్లో గుడ్డవిప్పి గెంతులు వేస్తుంటే ఒక్కరూ పట్టించుకోవడంలేదు. అవి పల్లెల్లో ఇంకెక్కువ చేస్తున్న నీతిబాహ్యమైన చేష్టల గురించి ఎవ్వరూ ఆలోచించడం లేదు.

అన్నారెడ్డిపాలెం — రామకృష్ణ

## సినిమాహాళ్లలో బ్లాక్ మార్కెట్ రాజ్యం

నెల్లూరు సినిమాహాళ్లలో ఈ మధ్య బ్లాక్ మార్కెట్ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్నది. పేరుకు పాతిక టిక్కెట్లు క్యూలో నిలబడినవారికి ఇచ్చి, హౌస్‌ఫుల్ బోర్డు తగిలిస్తారు. హాలు గేటు దగ్గర మాత్రం టిక్కెట్ల అమ్మకం జోరుగాసాగుతుంటుంది. ఒక్కొక్కటికి రెట్టింపు ధరకు తక్కువలేకుండా టిక్కెట్లుంటాయి. రేట్లు మాత్రం అసలుకు రెట్టింపుగా, పెరిగిపోయి

జనవాణి

వుంటాయి. మరీ, పండగలప్పుడు, కొత్త సినిమా విడుదల రోజు ఈ వ్యాపారులది విశృంఖలవిహారమే. వారు చెప్పిందిరేటు. బదులుపలకడానికి ఆస్కారమే వుండదు.

ఇదినల్లవ్యాపారమేకాని, దొంగవ్యాపారం మాత్రంకాదు. కొన్ని థియేటర్లలో యజమానులే పరోక్షంగా ఈవ్యాపారం జరిపిస్తుంటారని వినికిడి. ఎంతవరకు నిజమో మరి! బుకింగ్ లోపల టిక్కెట్లు, గేటు దగ్గర పదుల సంఖ్యలో దర్శనమివ్వడం చూస్తుంటే, ఈ ఆరోపణలో నిజం లేకపోలేదని పిస్తుంది.

ఈ విషయంలో కనకమహల్‌వారి పులిసిబైబోరణిని అభినందించాలి.

—మాల్యాద్రి.

★

మోపెడ్స్ యుగంలో సువేగా ముందడుగు!
ఉగాది పర్వదినాన 29-3-79 ఉ॥ 11-42 గం.
మా షోరూమ్ ప్రారంభం

Suvega



★ ప్రజల యొక్క మోపెడ్
★ ప్రతివారికి అందుబాటు ధర
★ భారతదేశంలో అధికముగా అమ్ముడు పోయేది
★ చిరకాల మన్నిక, ఎక్కువ మైలేజీకి
★ పెట్టుబడి తక్కువ పొదుపు ఎక్కువ
★ రూపములో క్రొత్తదనము
★ నడకలో చురుకుదనము
★ సునాయాస ప్రయాణానికి

సువేగా డీలరును నేడే కలుసుకోండి!

నెల్లూరుజిల్లాకు ఏకైక ఆథరైజ్డ్ డీలర్ -
ఉషా స్కూటర్ స్పేర్స్ ఫోన్ : 2214
టౌన్‌హాలు ఎదురు - నెల్లూరు-524001

అకౌంటెంటు కావలెను

5 సం. ల అనుభవముగల అకౌంటెంటు కావలెను. వయసు 30, 40 సం. ల లోపు వుండవలెను. చేరదలచినవారు వెంటనే సంప్రదించండి.

మదీనా వాచ్ కంపెని

HMT వాచ్ ఏజెన్సీస్

స్థాపితం : 1965 ట్రంకురోడ్డు - నెల్లూరు ఫోన్ : 1845

మా ప్రత్యేకత : వాచ్ రిపేరింగ్‌లో సైంటిఫిక్ అనుభవం.

Zarina Fancies

జరీనా ఫ్యాన్సీస్

18 బలగం వెంగళరావు బిల్డింగ్స్ ట్రంకురోడ్డు-నెల్లూరు

ఫోన్: 1896 పి. పి.

తమకు కావలసిన సూట్‌కేసులు ప్రెజెంటేషన్ ఆర్టికల్స్ అల్ కాస్మాటిక్స్ బ్యాంగిల్స్ వ్యానిటీ బ్యాగులు ప్లాస్టిక్ వైరు బ్యాగులు టేబిల్ క్లాత్ తదితర ప్లాస్టిక్ వస్తువులు అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు సరసమైన ధరకు దొరకును.

అన్నపూర్ణా గోల్డ్ కవరింగ్ ఆభరణములు

అన్ని వయసులవారికి లభించును

ఒకసారి మా షాపుకు విచ్చేసి కావలసిన అన్నిరకములు ఎన్నిక చేసుకోవచ్చును

నిరంతరం మీసేవ కాంక్షించుచున్నాము.

శ్రీ వెంకటేశ్వరా యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ ఉత్తరభారత యాత్ర

60 రోజులు నేపాల్, కాశి, గయ, ప్రయాగ, బదరీనాథ్, కేదార్ నాథ్, కాశ్మీర్ వగైరాలు_

9-5-1979 తేది నెల్లూరు నుండి ప్రయాణం

2 పూటల శుచి రుచిగల బ్రాహ్మణ భోజనముతో

టిక్కెట్టు 1-కి రు. 925 లు

నేపాల్, కేదార్, బదరి, కాశ్మీరు యాత్రలకు కలిపి మొత్తం రు. 375-00 యాత్రాభిలాషులు టిక్కెట్టు 1-కి రు. 200 అడ్వాన్సు చెల్లించి సీట్లను రిజర్వు చేసుకొనవలెను.

ప్రొ॥ నామా వెంకటసుబ్బయ్య

21-86 బాలాజి నగర్ నెల్లూరు-2.

మా ఖాతాదారులకు: శ్రేయోభిలాషులకు:

"ఉగాది"

శుభాకాంక్షలు

వాసవి ఎలక్ట్రికల్

డ్రై క్లీనర్స్

నవ్వులవీధి—నెల్లూరు.

బ్రాంచి :

గవర్నమెంటు హాస్పిటల్ ఎదురు

G. N. T. రోడ్, నెల్లూరు_4.

ప్రొ: వి. బ్రహ్మయ్య.

ఇల్లు బాడుగకు ఇవ్వబడును

10/137 ట్రంకురోడ్డులో మిద్దెపైన ఉన్న ఇండ్లు మరియు దర్గామిట్టలో శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానం వెనుకవైపు ఉన్న ఇల్లు అద్దెకు ఇవ్వబడును:

కావలసినవారు ఈ క్రిందివారిని సంప్రదించండి.

మాదాల బాలతిమ్మయ్య,

ఐరన్ అండ్ హార్డువేర్ స్టోర్సు

సంతపేట – నెల్లూరు.

Phone : 1128. Res : 1381.

నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలతో

5వ వారం పూర్తి చేసుకొని 6వ వారంకు ఎదురుచూస్తున్న,

కనీవినీ ఎరుగని రికార్డు కలెక్షన్లతో

నెల్లూరు అనితా థియేటరులో

విష్ణుప్రియా ఆర్ట్స్‌వారి

వియ్యాలవారి కయ్యాలు

(కలర్ - స్కోప్)

నటవర్గం :- నటశేఖర కృష్ణ, స్వప్న సుందరి జయప్రద, రక్తకన్నీరు నాగభూషణం, సూర్యకాంతం, రావుగోపాలరావు, ఎస్. వరలక్ష్మి, ఛాయాదేవి, నాట్యతార జయమాలిని.

స్క్రీన్‌ప్లే- డైరెక్షన్ :- కట్టా సుబ్బారావు

నిర్మాతలు :- జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, నూలి రంగయ్య.

నెల్లూరుజిల్లా హక్కుదార్లు :- సాధన చెంగయ్య.




మరణం : 23 మార్చి 1978

# శ్రద్ధాంజలి

లలితా శివజ్యోతి ఫిలింస్ అధినేత; మానవతి, చరణదాసి, లవకుశ, రహస్యం, సతీసావిత్రి చిత్రాల నిర్మాత

స్వర్గీయ

## శ్రీ అల్లారెడ్డి శంకరరెడ్డిగారు

మమ్ములను వదలి

అప్పుడే సంవత్సరమైనా

వారిని మరువలేక, మరుపురాక వారి స్మృతులను అపురూపంగా మనసుల్లో నిలుపుకొని వారి ఆత్మశాంతికొరకు భగవంతుని

ప్రార్థిస్తూ-

-కుటుంబ సభ్యులు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)